# ప్రకృతిని ఆరాధించి పరమాత్మ అనుగ్రహమును పొందాలి

న పుణ్యం న పాపం న సౌఖ్యం న దుఃఖం
న మంత్రో న తీర్థో న మే దానయజ్ఞం
అహం భోజనం నైవ భోజ్యం న భోక్తా
చిదానందరూపః శివోహం శివోహమ్.

**గ్రుడ్డివాడు రవిని గుర్తించలేనట్లు**
**అహము పెంచుకొన్న అజ్ఞుడగు**
**తనను తాను తెలుసుకోలేడయా**
**ఉన్నమాట తెలుపుచున్న మాట.**

ప్రేమస్వరూపులారా!

'దుర్లభం మానుషో జన్మ,' మనుష్య జన్మ దుర్లభమైనటువంటిది. కారణం, 'మమాత్మ సర్వ భూతాంతరాత్మ.' అందరియందుకూడను దైవము ఏకంగా ఉండటంచేత మానవత్వము అత్యంత దుర్లభమైనటువంటిది.

### అన్నముతో ప్రారంభమైన మానవ జీవితము ఆనందముతో అంత్యము కావాలి

ప్రతి జీవి అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములనే పంచకోశములతో కూడినవే! అయితే నాలుగవదయిన విజ్ఞానమనేటువంటిది మాత్రం మానవునియందు మాత్రమే అమితంగా వికసిస్తూ ప్రకటిస్తూ ఉంటున్నది. ఈ సత్యాన్ని గుర్తించినటువంటివాడు మానవుడు ఒక్కడే! పశు



sri sathyasai vachanamrutam

పక్షి మృగాదులయందుకూడను ఈ పంచకోశములుండినప్పటికిని ఈ పవిత్రమైన విజ్ఞానతత్త్వాన్ని పశుపక్షిమృగాదులు గుర్తించలేవు. మానవుడు విజ్ఞానమయుడే కాక ప్రజ్ఞాన, సుజ్ఞాన, బ్రహ్మజ్ఞానమయుడుకూడను కాగలుగుతాడు. మానవునియందున్న మనోమయకోశము, ప్రాణమయకోశము, అన్నమయకోశము ఈ మూడింటిని చేర్చి స్థూల స్వరూపుడని పేరు పెట్టారు. ఒక్క విజ్ఞానము మాత్రమే సూక్ష్మ స్వరూపమని చెప్పారు. ఇక ఆనందమయకోశము కారణ స్వరూపం. కాని ఆనందమునకుకూడను అతీతమైన మహాకారణమనేటువంటిది ఒకటున్నది. అట్టి ఆనందమయమునకు అతీతమైనటువంటి దివ్యతత్త్వాన్ని గుర్తించుకోవటమే మానవత్వములో ఉన్నటువంటి విశిష్టత. మానవుడై పుట్టినందులకు కేవలము పశు పక్షి మృగాదులవలె తిండి నిద్రాదులతో, భయ మైథునాదులతో జీవించినంత మాత్రమున చాలదు. ఇట్టి ఆహార, నిద్ర, భయ, మైథునాలతో కూడినటువంటి మానవత్వమునకు, పశుత్వమునకు వుండిన భేదమేమిటి? కనుక, ఈ నాలుగింటిని దాటి అయిదవ తత్త్వమైన ఆనందమయమునకై మానవుడు ప్రాకులాడాలి. అన్నముతో ప్రారంభమైన మానవజీవితము ఆనందముతో అంత్యము కావాలి. జీవితములో అన్నమయకోశములోనే జీవించుచుండిన ఇంక మానవత్వమునకు విశిష్టత ఏమిటి? తాను సాధించిన భౌతిక జ్ఞానము, పదార్థ జ్ఞానము ఇలాంటి జ్ఞానముల విశిష్టత ఏమిటి?

**భగవంతుడు సకలైశ్వర్య స్వరూపుడు**

పశు పక్షి మృగాదులు ఏ యూనివర్సిటీలోన చదవటం లేదు. ఏ డిగ్రీలు పొందలేదు. అటువంటిది అనేక విద్యలను అభ్యసించికూడను పశువులవలె జీవించినప్పుడు మానవత్వములో వుండినటువంటి విశిష్టత ఏమిటి? ధనమును ప్రోగు చేసికోవటమా? అదే నిజమైతే తేనెటీగలు అనకే పుష్పములందు చేరి ఆ పుష్పములయందున్నటువంటి మకరందాన్ని కొంచెం కొంచెంగా ప్రోగుచేసి ఒక గూడువలె కట్టుకుంటాయి. అందువలన ధనమును ఆర్జించటము మానవత్వముయొక్క విశిష్టతనా? కాదు కాదు. ధనమంటే ఏమిటి? సకలైశ్వర్య స్వరూపుడు భగవంతుడు అని వర్ణిస్తారు. అనగా

sri sathyasai vachanamrutam

జ్ఞానముకూడా ఒక ఐశ్వర్యమే! ఆరోగ్యం ఒక ఐశ్వర్యమే! సద్గుణములొక ఐశ్వర్యమే! సదాచారం ఒక ఐశ్వర్యమే! సత్కర్మలుకూడా ఐశ్వర్యమే! మంచి వాక్యము ఐశ్వర్యమే! మంచి చూపు ఐశ్వర్యమే! మంచి తలపు ఐశ్వర్యమే! ఈ విధముగా సకలైశ్వర్యములతో కూడినటువంటివాడు మానవుడు. కానీ మానవుడు ఈనాడు జీవితమునకు ఉపయోగకరమైనటువంటి ఈ ఐశ్వర్యములను విస్మరించి, నిరుపయోగమైనటువంటి ధనమనే ఐశ్వర్యముకొరకు మాత్రమే ప్రాకులాడుతున్నాడు.

**ప్రకృతి ఆరాధనయే మానవుని ప్రధాన లక్ష్యము**

భూమినుండియే సకలైశ్వర్యములుకూడను ఆవర్భవిస్తున్నవి. అసలు మానవుని దేహమే భూమినుండి ఆవిర్భవించినటువంటిది. భూమినుండి ఆవిర్భవించినటువంటి ఆహారముయొక్క సారమే మానవుని దేహము. అట్టి మానవత్వమునకు పరమాత్మయే ప్రధానమైన ధనము. కానీ ధనము, ధనము కాదు. తమ జీవితమునంతకూడను దైవచింతనచేత సార్థకము గావించుకుని దానితో బాటు ఐహికమైన సుఖము, భోగ భాగ్యములను అనుభవించటంకొరకే ఈ మానవత్వం ఆవిర్భవించింది. దేవీ నవరాత్రములు అనగా ఏమిటి అర్థము? నవరాత్రములు అనగా తొమ్మిది రాత్రులు. రాత్రి అనగా ఏమిటి? సాధారణముగా చీకటితో కూడినటువంటిదానినే రాత్రి అంటాం. చీకటనగా ఏమిటి? అజ్ఞానమే చీకటి. మానవత్వములో తొమ్మిది రకములైనటువంటి చీకట్లు ఆవిర్భవించినాయి. ఈ తొమ్మిది విధములైనటువంటి అహంకారములే మానవుని ఆవరించిన చీకట్లు. ఇట్టి నవరాత్రులను ప్రకాశవంతముగా చేసుకొనే ప్రయత్నమే దేవీ నవరాత్రులు జరుపుకోవడం. దేవీ అనగా ఎవరు? లోకములో వాడుక ప్రకారము పార్వతి-పరమేశ్వరులు, లక్ష్మి-నారాయణుడు, సరస్వతి-బ్రహ్మ అంటారు. ఈ పరమేశ్వరునకు ముందుగా పార్వతిని ఎందుకు పెట్టాలి? నారాయణునకు ముందుగా లక్ష్మిని ఎందుకు పెట్టాలి? బ్రహ్మకు ముందుగా సరస్వతి అని ఎందుకు పెట్టాలి? అనగా మానవుడు మొట్టమొదట శక్తిమయుంతో ప్రారంభమయ్యాడు. శక్తి అనగా దుర్గ, లక్ష్మి, సరస్వతి అనే మూడింటి స్వరూపమే! ఇవి ప్రకృతి శక్తులు. కనుకనే ప్రకృతి-పరమాత్మ అన్నారు. అనగా ప్రకృతియే

srisathyasaivachanamrutam

శక్తి, పరమాత్ముడే శక్తిని అరికట్టుకున్నటువంటివాడు. అనగా ఈ ప్రకృతి త్రిగుణములతో కూడి ఉంటున్నది. సత్త్వ రజో తమో గుణములతో కూడినటువంటిది ప్రకృతి. కనుకనే సాత్త్వికగుణమే లక్ష్మి, రజోగుణమే సరస్వతి. తమోగుణమే పార్వతి. ప్రకృతి సత్త్వ, రజో, తమో గుణముల సమ్మిళితము. కనుక ప్రకృతి అనుగ్రహాన్ని అందుకునే నిమిత్తమై దుర్గ, లక్ష్మి, సరస్వతులకు పూజలు ఆచరిస్తూ వచ్చాము. ఈ దుర్గ, లక్ష్మి, సరస్వతి అనేటువంటివాళ్ళు దేవతలు గాదు, గుణములు. త్రిగుణములతో కూడినటువంటిది ప్రకృతి. కనుక ప్రకృతి ఆరాధనే మానవునియొక్క ప్రధాన లక్ష్యము.

## ప్రకృతి, పరమాత్మలు నెగటివ్, పోజిటివ్‌వంటివారు

మొట్టమొదట ప్రకృతిని ఆరాధన చేసి పరమాత్ముని అనుగ్రహమును పొందటము. కనుక ఇది పురుష ప్రయత్నము, అది దైవ అనుగ్రహము. ప్రకృతి, పరమాత్ములు నెగటివ్, పోజిటివ్‌వంటివారు. ఈ పోజిటివ్ అనేటువంటి పరమాత్మ ఎంత శక్తివంతముగా ఉండినప్పటికినీ నెగెటివ్ అనేటువంటి ప్రకృతే లేకపోతే సృష్టే జరగదు. కనుక, సృష్టికి ప్రకృతి మూలాధారము. మీ చేతిలో ఎంతో పవిత్రమైనటువంటివి, బలవత్తరమైనటువంటివి విత్తనములు ఉంటున్నాయి. కానీ, వాటిని భూమిలో నాటినప్పుడే అది వృక్షముగా మారి ఫలములుగా నీకు ప్రాప్తిస్తున్నాయి. అట్లు భూమిలో నాటక, నీ హస్తమునందే ఉంచుకున్న దాని ఫలితం ఏమిటి? విత్తనము వృక్షమై ఫలములు అనుగ్రహించాలన్న భూమిలో నాటాలి. కనుక, సమస్త సృష్టికి భూమే ఆధారము. మానవునియొక్క అజ్ఞానము నిర్మూలం కావలెనన్న ప్రకృతి ఆరాధన ప్రప్రథమములో చెయ్యాలి. ప్రకృతిని ఆరాధించి పరమాత్ముని అనుగ్రహమును పొందాలి. ప్రకృతియొక్క అనుమతిని తీసుకోవడానికి పరమాత్ముని అనుగ్రహంకూడా కావాలి. పరమాత్మ అనుగ్రహాన్ని విస్మరించి ప్రకృతినే అనుభవించాలనుకున్నప్పుడు మన జీవితములన్నీ రావణాసురుని జీవితములైపోతాయి. రాముడిని విస్మరించి ప్రకృతి అయిన సీతను ఆశించటంచేత తాను ఏ గతిని అందుకున్నాడు? కనుక, పరమాత్ముని అనుగ్రహాన్ని పొందాలనుకున్నప్పుడు ప్రకృతిని మనం ఆరాధించాలి. కనుకనే 'తస్మై నమః కర్మణే' అని కర్మకు నమస్కరించుమని చెప్పింది,

srisathyasaivachanamrutam

ఉపనిషత్తు. ఈ నమస్కారం ఎలాంటిదంటే పవిత్రమైన కర్మను ఆచరించటంకోసం. అయితే ఈ త్రిగుణములైనటువంటి ప్రకృతిని ఆరాధన చేయటంలో అంతరార్థమేమిటి?

### త్రికరణ శుద్ధియే భగవదనుగ్రహమును పొందటానికి మార్గము

హృదయము పరిశుద్ధము, వాక్కు పరిశుద్ధము, కర్మలు పరిశుద్ధము, ఇవియే త్రిగుణములయొక్క మూర్తులు. వీటిని 'త్రికరణములు' అనికూడను మరొక పేరుతో వ్యవహరిస్తారు. ఈ త్రికరణ శుద్ధియే భగవత్ అనుగ్రహమునకు మూలకారణము. దీనినే అన్నారు, The proper study of mankind is man. ఎవరు ఈ మనుష్యుడు? హృదయము, వాక్కు, క్రియ ఈ మూడింటియొక్క ఏకత్వంతో పరిశుద్ధమైనటువంటివాడే మానవుడు. కనుక, హృదయమనేటువంటిది సకలైశ్వర్య స్వరూపమైన లక్ష్మి, వాక్కు వాగ్దేవతా స్వరూపిణి, సరస్వతి, క్రియా శక్తి దుర్గ. కనుకనే 'మనస్యేకమ్, వచస్యేకమ్, కర్మణ్యేకమ్ మహాత్మనమ్' అన్నారు. మానవుడు మానవుడుగా జీవించే నిమిత్తమై, అజ్ఞానమును నిర్మూలము గావించుకునే నిమిత్తమై దేవీ నవరాత్రులు ప్రారంభమైనవి. ప్రకృతిలోపల పుట్టినటువంటిదే ఈ దేహము. ఇక్కడ రెండు రకములైనటువంటి ప్రకృతులు ఉన్నాయి. పరా ప్రకృతి, అపరా ప్రకృతి అని. అపరా ప్రకృతి అనగా ఏమిటి? కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు మరియు చిత్తము, మనస్సు వీటితో కూడినటువంటిది. మరొకటికూడా ఉంటుండాది. అన్నమయము, ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము అని పంచకోశములు మరియు మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము వీటితో కూడినటువంటిది. అయితే ఇవన్నీకూడను అపరా ప్రకృతియే! పరా ప్రకృతియే జీవితము. అపరా ప్రకృతియొక్క లక్షణాలన్నీకూడను దేహములో ఉండినప్పటికినీ జీవము లేకపోతే ఇది కేవలం శవము అవుతుంది. అదే చైతన్యము. ఆ చైతన్యమే పరా ప్రకృతి.

### మోహము క్షయమైనప్పుడు ముక్తి లభిస్తుంది

పూర్వము ఈ ప్రపంచమంతా చేరి నూరు కోట్ల జనాభా ఉండేటువంటిది. ఇప్పుడు 540 కోట్లు జనాభా పెరిగింది. అయితే, జనాభా పెరిగిందేకాని ఈ జనులయందు ముముక్షత్వం

srisathyasaivachanamrutam

తగ్గిపోయింది. పూర్వము నూరుకోట్ల జనాభా ఉండినప్పుడు అనేకమంది హృదయాలలోపల ఆస్తికభావం అభివృద్ధి అయ్యేటువంటిది. ఈనాడు ఆస్తిక భావము తరిగిపోయి, నాస్తిక భావము పెరిగిపోయి భౌతిక జీవితము అభివృద్ధి అయిపోయినది. కనుకనే మోక్షమనేటువంటి మాటయే లేకపోయింది. ఈ మోక్షమంటే ఏమిటని మొట్టమొదట మనం తెలుసుకోవాలి. మో, క్ష, ము ఎన్ని అక్షరాలు? మూడు అక్షరములు. మో–మోహము, క్ష-క్షయము, ఈ 'మో' అనే మోహము క్షయమయినప్పుడు ముక్తి అనేటువంటిది లభిస్తుంది. ఇదే మోక్షం. కాని, ఈనాడు మోహం పెరిగిపోయింది. దానికి హద్దు, పద్దే లేదు. కనుక, ఈ మోహాల్ని క్షయమును చేసుకునే నిమిత్తమై దేవీ ఆరాధనలు ప్రారంభించారు. మోహముతో కూడినటువంటిది లక్ష్మి. అది కళకళలాడుతూ వస్తుంది. మానవుని అనేక భ్రాంతులలో ముంచుతుంది. ఎప్పుడూ కళకళలాడేదే లక్ష్మి. కానీ సరస్వతి కిలకిలలాడుతూంది. అన్ని మాటలయందుకూడను తనయొక్క శబ్దములను పరిశుద్ధమైనటువంటి మార్గములో ప్రవేశపెట్టి అనేక విధములుగా మానవుడిని ఉలాసపరుస్తుంది. ఇక దుర్గ కళకళలాడుతుంది. ఈ నవరాత్రుల ఆరాధన దుర్గాపూజతో ప్రారంభమై లక్ష్మి పూజతో కొనసాగి సరస్వతి పూజతో అంత్యమైపోతుండాది. కనుకనే విద్యార్థులు కూడను సరస్వతి పూజలు చేస్తారు. అనగా పుస్తకములకు పూజ చేస్తారు. అయితే పుస్తకాలకు పూజ చేస్తారు కానీ మస్తకాలకు చెయ్యరు. ఈనాటి సంస్కృతి అంతా కూడను ఈ రకంగా చాలా తేలిక అయిపోతాయి. ఈ దుర్గా, లక్ష్మి, సరస్వతిల పూజయొక్క తత్వాన్ని మొట్టమొదట మనం గుర్తించటానికి ప్రయత్నించాలి.

**మనో దేహములు నిశ్చలంగా ఉన్నప్పుడే బుద్ధి వికసిస్తుంది**

ప్రాచీన కాలమునుండి భారతదేశమునందు పర్వదినములయొక్క అంతరార్థములు ఏదో ఒక దైవస్వరూపముతో కూడినవై వుండేటువంటివి. ప్రతి చిన్న పర్వదినముకూడను దివ్యమైన భావములను ప్రబోధించేటటువంటివి. అయితే, ఈనాడు పర్వదినములయొక్క బాహ్య లక్షణాల్ని, అర్థమును మాత్రమే మనం ఆచరిస్తూ వస్తున్నాము. దేవతామూర్తుల పటాలు పెట్టటము, పూజలు చేయటం, కేవలము ఆర్టిఫిషియల్‌గా అర్చలను చెయ్యటము

srisathyasaivachanamrutam

జరుగుతోంది. కేశవాయ నమః, మాధవాయ నమః, నారాయణాయ నమః అని యాంత్రికముగా ఉచ్చరిస్తూ నిజమైన శ్రద్ధా భక్తులు లేకుండా పూజలు జరిగిపోతున్నాయి. Steady body, steady mind అన్నారు. ఈనాడు మీ body నే స్థిరంగా లేదు. Body యే ఇన్ని విధములుగా కదులుతుంటే ఇంక మనస్సు ఏ విధంగా స్థిరంగా ఉంటుంది? పాత్రలో ఉన్నటువంటి జలంవంటిది మనస్సు, పాత్ర కదిలితే జలం కదలదా? మొదలకుండా దేహాన్ని మొట్టమొదట అభ్యాసం గావించుకోవాలి. దీనినే భగవద్గీతయందు **'శ్రేయోహి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాత్ ధ్యానం విశిష్యతే, ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాశ్శాంతిః అనన్తరమ్,'** అని చెప్పడం జరిగింది. ధ్యానమనేటువంటి ప్రకృతిలో దేహాన్ని మొట్టమొదట అరికట్టాలి. ఎప్పుడు దేహాన్ని సరి అయిన స్థితిలో మనం పెట్టుకుంటామో అప్పుడే మనసుకూడా సరైన స్థితిలో ఉంటాది. మనో దేహములు నిశ్చలంగా ఉంటునప్పుడే బుద్ధి వికసిస్తుంది. బుద్ధి వికసించేటప్పటికి జ్ఞానం ప్రకాశిస్తుంది. 'జ్ఞానాదేవతు కైవల్యం' ఇంక వచ్చేది మనకు అదే. ఈనాడు దేహాన్ని మనము నిలకడ చేసుకోలేకపోతున్నాము. ఒక రెండు నిముషములైనాకూడను స్థిరంగా మనం కూర్చోలేకపోతున్నాము. ఈ కూర్చోవడంకూడను వంగి కూర్చుంటారు. స్టెడీగా ఉంటుండాలి. ఏ విధంగా కొంచెం వంగినప్పటికి మన వెన్నెముకలో ఉన్నటువంటి ఇడ, పింగళ నాడులు చెడిపోతాయి. మూలాధారంనుంచి సహస్రారంవరకు పోయేటువంటి కుండలినీ శక్తి పెడమార్గం పట్టిపోతుంది. కనుకనే మానవుడు ఈనాడు మేడ్ మంకీగా మారిపోతున్నాడు. ఆర్డినరీ మంకీ కూడా కాదు, మేడ్ మంకీ. ఒక్క క్షణమైనా మంకీ స్టెడీగా కూర్చోదే? ఏదో ఒక అంగమును కదిలిస్తూనే ఉంటుంటాది. దృష్టికూడను ఒక చోట చూడదే, అటూ ఇటూ, అటూ ఇటూ చూస్తుంటాది. మానవుడు మంకీనుండే వచ్చాడు. ఆ పాత వాసనలింకా పోలేదు. ఇట్టి మానవత్వాన్ని, పవిత్రమైన మార్గంలో ప్రవేశపెట్టి దివ్యమైన దైవత్వంలో చేర్చడానికి ఈ నవరాత్రులు ఏర్పడినాయి.

**మృణ్మయమైన స్వరూపములను పూజించటంద్వారా చిన్మయమైన దివ్యత్వమును పొందాలి**

ఈనాడు పర్వదినములు ఎందు నిమిత్తము ఏర్పడినాయి అనే సత్యాన్ని ఏ

sri sathyasai vahini amrutam

మానవుడుకూడను విచారించటం లేదు. నవరాత్రులు వచ్చాయంటే ఆడవారంతా బొమ్మలు పెట్టటము, పూజలు చెయ్యటము, బొమ్మల కొలువులు పెట్టటము చేస్తుంటారు. ఇది కాదు, మనం చేయవలసింది. ఈ బొమ్మలన్నీకూడను ప్రాకృతమైన స్వరూపాలు. ఈ స్వరూపాలన్నియు మట్టిమయములే! ఈ మృణ్మయమైన స్వరూపములను పూజించటంద్వారా చిన్మయమైన దివ్యత్వాన్ని పొందాలి. అదే మానవుని యందున్నటువంటి శక్తి. 'బ్రహ్మ, బ్రహ్మ, బ్రహ్మ' అంటారు. బ్రహ్మ ఎక్కడున్నాడు? బ్రహ్మ అనగా బృహత్ స్వరూపమైనటువంటివాడే బ్రహ్మ. అనగా సర్వత్రా వ్యాపించినవాడు బ్రహ్మ. అదే చైతన్యము. ఆ చైతన్యము సర్వులయందు ఉంటున్నది. ఆ సర్వులయందు ఉండినటువంటి చైతన్యాన్ని గుర్తించడానికి తగిన కృషి చేయాలి. ఈ మానవత్వములో దేహమా ప్రధానము? బుద్ధా ప్రధానము? మనసా ప్రధానము? ఇంద్రియములా ప్రధానము? చిత్తమా ప్రధానము? అంతఃకరణా ప్రధానము? అనేటువంటి ప్రశ్నలు వేసుకోవాలి? My body, my mind, my బుద్ధి, my చిత్తం, my అంతఃకరణ అని చెపుతూ ఉంటారు; but who am I? ఈ body, mind, బుద్ధి, చిత్తం, ఇంద్రియములు, అంతఃకరణ ఇవన్నీ కేవలం instruments, పనిముట్లు. అన్నిటియందుకూడను my, my, my అనేటువంటిది సమానంగా ఉంటుండాది. కనుక, ఈ my అనేటువంటిదే Master. ఆ Master యే ఆత్మ. కను ఈ ఆత్మను లక్ష్యమునందు ఉంచుకొని ఈ దేహమును, మనస్సును, బుద్ధిని, చిత్తమును, ఇంద్రియములను, అహంకారాన్ని మనం ఉపయోగించుకోవాలి. దీనిని పురస్కరించుకొనియే మన పర్వదినములంతా 'పారమార్థిక దృష్టితో ప్రకృతిని అనుభవించు' అన్నారు. ప్రతి పనియందు కూడను పారమార్థిక దృష్టితో నీవు ప్రవేశించు. ఇట్టి సత్యాన్ని జగత్తునకు బోధించే నిమిత్తమై మహనీయులు, అవతారములు, ఇంకా సన్యాసులు, ఇలాంటి గొప్ప గొప్పవారంతాకూడను ఈ జగత్తునకు రాగలిగారు. ఈనాడు మరొక విశేషం కూడ ఉంటుండాది.

**శ్రీ షిర్డిసాయిబాబా దివ్యచరిత్ర**

1838 సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీ తెల్లవారుఝామున షిర్డిసాయిబాబా

sri sathyasai vahini amrutam

జన్మించాడు. ఎక్కడ పుట్టాడు?

**పత్రి గ్రామ సముద్భూతం ద్వారకామాయి వాసినం**
**భక్తాభీష్ట ప్రదం దేవం సాయినాథం నమామ్యహమ్.**

షిర్డిబాబా జన్మించినది పత్రి గ్రామం. ఈ పత్రి గ్రామం అనేటువంటిది ఎక్కడ ఉంటుండాది? ఔరంగాబాద్ జిల్లాలోపల ఒక చిన్న గ్రామం. ఈ గ్రామమునందు ఒక బీద బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. కాని, అనేక కారణాలచేత తల్లిదండ్రులు ఈ పిల్లవానికి దూరమయ్యారు. ఈ పిల్లవాడు ఒక ఫకీరు చేతిలో పడ్డాడు. ఆ ఫకీరు అతనిని కొంతకాలం పెంచాడు. తరువాత గోపాల్‌రావ్ దేశ్‌ముఖ్ అనేటువంటి అతని చేతిలో పెట్టాడు. అతనికి 'వెంకుసా' అని మరొక పేరుకూడా ఉంటుండాది. అతను మహా గొప్ప పండితుడు. మహా జ్ఞాని. అందువలన అతనికి ప్రజలందరు ఒక బిరుదిచ్చారు. 'వెంకుసా' అని. అతని పేరు వెంకుసా కాదు. నిజమైన పేరు గోపాల్‌రావ్ దేశ్‌ముఖ్. ఇతని దగ్గరకూడను బాబా కొంతకాలం పెరిగాడు. కాని ఒక్కచోట స్థిరంగా ఉండేటువంటి స్వభావం కాదు, ఆయనది. అక్కడనుంచి 1854లో షిరిడి గ్రామం చేరాడు. అక్కడే మహల్సాపతి అతనిని చూచాడు. ఆ ఊరి దేవాలయంలో అతడు ప్రవేశిస్తుంటే 'ఇతనెవరో ఫకీరులా ఉంటున్నాడు. ఇతను మహమ్మదీయుడుగా ఉంటున్నాడు. ఇతను హిందు దేవాలయంలో ప్రవేశించకూడదని వెనుకకు తరిమాడు ఆ బాలుని. అప్పుడాతడు ఊరి బయట ఒక వేప చెట్టుక్రింద కూర్చున్నాడు. అప్పటికి అతని వయస్సు 16 సంవత్సరములు. ఈ కుర్రవాడిది ఏ పేరో, ఏ ఊరో ఎవ్వరికి తెలియదు. ఎవరైనా అడిగినప్పటికిని తాను ఏ జవాబు చెప్పేవాడు కాదు. ఎవరైనా 'ఏ ఊరండి మీది?' అని ప్రశ్నిస్తే 'నా ఊరుతో నీకేం పని' అనేవాడు. 'నీ పేరేమిటి?' అని అడిగితే 'పేరుతో పనేమి?' అనేవాడు. ఈ విధంగా జవాబివ్వడంచేత ఎవ్వరుకూడను అతని ఊరు, పేరు తెలుసుకోలేకపోయారు. కొంతకాలం అక్కడ ఉండినాడు. అక్కడి గ్రామస్థులంతా అతని వద్దకు వచ్చి కడుపునొప్పులు, ఇతర శారీరక బాధలు తీర్చుకుని పోతూ వచ్చారు. ఏదో ఒక ఆకు తీసికోవడము, బాగా నలిపి తినమని వారికిచ్చేవాడు. 'దీనిని తిను, నీ నొప్పి పోతుంది' అనేవాడు. ఈ విధంగా చేయటంవల్ల అనేకమంది తమ

sri sathyasai vachanamrutam

రోగాలు నివారణ చేసుకుని వెళ్ళేవారు. ఈ విషయం తొందరలోనే ఆ చుట్టుప్రక్కల పల్లెలలో త్వరగా ప్రాకిపోయింది. చాలామంది రావటము, రోగాలకు నివారణకోసం మందులు అడగటము, ఆకుల రసము తీయటము, ఆకులు పిప్పి ఇవ్వటము ఈ విధమైన దానితో రోగాలు నివారణ చేస్తూ వచ్చాడు. ఇలా ఉండగా వున్నట్టువుండి ఒకరోజు తెల్లవారుతూనే అతడు కనిపించలేదు. సరే ఎక్కడకు పోయినాడో ఏమోనని పాపం గ్రామస్థులు అతనికోసం వెతికి వెతికి నిరాశపడ్డారు. తరువాత 1858లో సుమారు నాలుగు సంవత్సరాల తరువాత తిరిగి షిరిడీకి వచ్చాడు. ఈ లోపల ఏమైంది?

ఔరంగాబాద్‌కు దగ్గరలో ధూప్ అనేటువంటి ఒక పల్లె ఉండేటువంటిది. ఆ ధూప్ గ్రామంలో మధ్య తరగతికి చెందిన ఒక వ్యక్తి ఉండేటువంటివాడు. అతనే చాంద్‌భాయి పటేల్. ఆనాడు ప్రయాణ సౌకర్యములు సరిగా వుండేటువంటివి కావు. ప్రతి ఒక్కరు ఒక గుఱ్ఱాన్ని వుంచుకునేటువంటివారు, ఇతర గ్రామాలకు పోవటానికి. ఒకనాడు చాంద్‌భాయ్ పటేల్ ఒక అర్జంటు పనిమీద తన గుఱ్ఱాన్ని ఎక్కి ఔరంగాబాద్‌కు వచ్చాడు. తన పని చూచుకునేలోపల తన గుఱ్ఱము తప్పించుకుని పోయింది. అందువలన కాలినడకన తన గ్రామానికి తిరిగి వస్తున్నాడు. మార్గమధ్యంలో ఒక దట్టమైన అరణ్యము ఉంటుండాది. ఆనాడు ప్రతి పల్లెచుట్టూ అరణ్యాలుండేటువంటివి. ఆ దట్టమైన అడవిలోపల ఒక మామిడివృక్షంక్రింద ఒక ఫకీరు కూర్చున్నాడు. ఏదో తన ఆలోచనలో తాను నిమగ్నమై ఉన్నాడు. చాంద్‌భాయ్ పటేల్ తన గుఱ్ఱంకొరకు వెతికి, వెతికి, చాలా అలసిపోయి నిరాశతో పోతున్నాడు. దారిలో ఈ ఫకీరు హుక్కాను చక్కగా పీల్చి చాంద్‌భాయ్ పటేల్‌కుకూడా ఇచ్చాడు, పీల్చమని. 'ఎందుకు పటేల్ ఇంత విచారంగా ఉన్నావు?' అని ప్రశ్నించాడు. 'నేను పటేల్ అని మీకు ఎట్లా తెలుసు?' అన్నాడు ఆ పటేల్. 'నాకన్నీ తెలుసు. నీవు గుఱ్ఱాన్నిగురించి చాలా విచారిస్తున్నావు. నీవు కన్నులు తలపైన పెట్టుకుని వెతుకుతున్నావేకానీ నొసటిపైన పెట్టుకుని వెతకటం లేదు. తలపైన పెట్టుకుంటే పైవి కనిపిస్తాయి. కానీ, క్రిందివెట్లా కనిపిస్తాయి? మూర్ఖుడా! అదిగో ఆ చెట్టుక్రింద నీ గుఱ్ఱం మేస్తుండాది. చూచుకో పొమ్మ'న్నాడు. చాంద్‌భాయ్ పటేల్ అక్కడికి పోయి చూచేటప్పటికి తన గుఱ్ఱం అక్కడ ఉంటుండాది. ఆశ్చర్యం అదే ప్రదేశంలో ఎన్నో దినములంతాకూడను కూలీల్ని పెట్టి

వెతికించాడు, చాంద్‌భాయ్ పటేల్ తన గుఱ్ఱంకొరకు. కానీ ఎక్కడా చిక్కనటువంటి ఈ గుఱ్ఱము ఇప్పుడు తాను కూర్చున్న చెట్టు వెనుకనే ఉంటుండాది! అది చూచి ఆశ్చర్యపోతుండగా ఫకీరు నేలపై కఱ్ఱతో కొట్టేటప్పటికి జలము, అగ్ని వచ్చాయి! ఈ విధమైనటువంటి మానవాతీత శక్తులను కొంతవరకు ఫకీరువద్ద చూచాడు. అప్పుడు పటేల్ 'స్వామి! మీరు నాకింత ఉపకారం చేశారు. మీరు నా వెంట వచ్చి నా ఆతిథ్యం తీసుకోవాలి' అని ప్రార్థించాడు. 'ఆ! జావ్' అన్నాడు ఫకీరు. ఇద్దరూ కదిలి వచ్చారు. ఈ లోపల చాంద్‌భాయ్ పటేల్ మేనల్లునికి పెండ్లి కుదిరింది. ఈ పెండ్లి ఎక్కడ? పెండ్లి కూతురు షిరిడీ పిల్ల. కనుక షిరిడీకి పోవలసి వచ్చింది, వీరందరూ. అప్పుడు చాంద్‌భాయ్ పటేల్ ఇతనినికూడను పిలిచాడు. 'ఫకీర్! మా వెంట మీరుకూడ రండి' అని. ఆయన పేరు అక్కడ ఎవ్వరికి తెలిదే! షిరిడీకి బండ్లలో వెళ్ళారు. షిరిడీలో దిగేటప్పటికి మహల్సాపతి ఫకీరుదగ్గరకు వెళ్ళి 'ఆయియే బాబా! సాయి!' అని స్వాగతం పలికాడు. అప్పటినుండి ఫకీరుకు ఆ పేరే స్థిరపడిపోయింది. సాయి అనేటువంటిది మహల్సాపతి పిలిచిన పేరు. 'ఆయియే సాయి!' అని పిలిచాడతడు. అంతవరకుకూడను బాబాకు ఎవరూ పేరు పెట్టలేదు.

మరొక సందర్భంలో మెజిస్ట్రేట్ ఒక కేసు విషయంలో విచారణకు బాబా దగ్గరకు వచ్చాడు. బాబా అందులో సాక్ష్యం చెప్పాలి. అసలు ఏమి జరిగిందంటే, కొంతమంది దొంగలు ఒక శ్రీమంతుని ఇంట్లో దొంగతనం గావించి బంగారు వస్తువులను అపహరించి తీసుకునిపోతున్నారు. అప్పుడు పోలీసులు వారిని పట్టుకున్నారు. మీకు 'ఇవి ఎక్కడ చిక్కాయి?' అని పోలీసులు గట్టిగా అడిగేటప్పటికి వారు భయపడిపోయి, 'అదిగో అక్కడ ఒక ఫకీరున్నాడు. ఆయన మాకిచ్చాడు' అని చెప్పారు. 'ఎవరా ఫకీరు?' అని పోలీసులు వెతుకుతూ వచ్చి బాబాను 'మీరిచ్చారా వారికి?' అని అడిగారు. 'ఆ ఇచ్చాను' అన్నాడు, బాబా! 'మీకు ఇవి ఎక్కడినుండి వచ్చాయి' అని పోలీసులు ప్రశ్నిస్తే 'అన్నీ ఎక్కడనుంచి వచ్చాయో, ఇవీ అక్కడినుంచే వచ్చాయి' అని బాబా బదులు చెప్పాడు. ఈ విధముగా కొంచెం అయోమయ స్థితిలో మాట్లాడుతూ వచ్చాడు, బాబా. పోలీసులు ఆయన వాక్యములను అర్థము చేసుకోలేకపోయారు. వాళ్ళు ప్రాకృతమైనటువంటి స్థితిలో ఉంటున్నారు. బాబాది పారమార్థిక స్థితి. దానిని అర్థము చేసుకోవాలంటే ప్రాకృత

srisathyasaivahini.org

భావములో ఉన్నవారికి ఏ మాత్రము సాధ్యపడదు. 'సరే! ఇతని దగ్గర మాటాడి ప్రయోజనం లేద'నుకుని పోలీసులు తిరిగిపోయారు. మేజిస్ట్రేటుకి ఒక రిపోర్టు వ్రాసారు. అక్కడినుంచి సమన్స్ వచ్చాయి. చాంద్‌భాయ్ పటేల్‌కు బాబాను పంపటానికి ఇష్టం లేదు. అందువలన పై అధికారులతో మాట్లాడడం జరిగింది. అక్కడ వారు ఒక కమీషన్‌ను వేశారు, ఈ వ్యవహారం పరిష్కరించడానికి. ఆ కమిషన్‌ముందు బాబా సాక్ష్యం ఇవ్వాలి. అప్పుడు కమిషన్‌కు, బాబాకు మధ్య జరిగిన సంభాషణ ఈ విధంగా కొనసాగింది:

మీ పేరేమిటి? - బాబా.

మీ తండ్రి పేరేమిటి - బాబా.

మీ మతం ఏది? - దైవ మతం.

ఎక్కడనుంచి వచ్చారు? - ఆత్మనుంచి వచ్చాను.

మీ కులమేమిటి? - దైవకులం.

ఈ విధంగా సమాధానాలు చెప్పుతూ వచ్చాడు. ఎవ్వరుకూడను 'సాయిబాబా ఎవరు, ఎక్కడ, ఎప్పుడు పుట్టాడు?' అనే విషయాలేవీ బాబానుండి రాబట్టలేకపోయారు. 'దైవత్వం అంటే ఇంత అగమ్యగోచరంగా ఉంటుందా' అనుకుని ఇంక మిగతా వివరాలను అడక్కుండానే కమిషన్ వారు వెళ్ళిపోయారు.

మరొక సందర్భంలో ఒక సంవత్సరం మార్గశిర శుద్ధ పంచమినాడు దత్తాత్రేయుని జన్మదినం వచ్చింది. దానిని పురస్కరించుకుని చాలామంది భక్తులక్కడికి చేరారు. అందులో చాలా మంచి పాండిత్యం కలిగినటువంటివాడు అయిన కైజాక్ అనేటువంటివాడు వచ్చాడు. బలవంత్ కైజాక్ అని అతని పూర్తి పేరు. అతను వచ్చేటప్పటికే కఱ్ఱ తీసుకున్నాడు బాబా! అక్కడ కూర్చున్న వాళ్ళందరిని 'జావ్! జావ్! సైతాన్' అని తరుముతూ వచ్చాడు. ఎందుకోసమో ఎవ్వరికి అర్థం కాలేదు. 'నాకు ప్రసవవేదనగా ఉంటుండాది. అందరు వెళ్ళిపోండి, వెళ్ళిపోండి' అని గట్టిగా అరిచాడు బాబా. చాలా పెద్ద కేకలు వేసాడు. అప్పుడు కేవలం కేకలు వేయటం కాదు, వీలును బట్టి కఱ్ఱతో కొట్టేయడముకూడా ఉండేది. అందరూ

sri sathyasai vachanamrutam

పరుగెత్తి పోతుంటే వారిపై కట్టను విసిరి వేయడంకూడా జరిగేది. కనుక, ప్రతి ఒక్కరు భయపడిపోయేటువంటివారు. ఆ రోజుకూడా అలాగే అందరు పరుగెత్తి పోయారు. కొంత సేపయ్యేటప్పటికి బాబా వారందరిని 'రండి, రండి' అని పిలిచాడు. వాళ్ళు వెనుకకు తిరిగి వచ్చేటప్పటికి బాబా లోపలకు వెళ్ళాడు. బాబా లోపలకి వెళ్ళడం బల్వంత్ కైజాక్ చూశాడు. తానుకూడా లోపలకు వెళ్ళాడు. కాని అక్కడ బాబా కనబడ లేదు. బాబాకు బదులుగా మూడు తలలు కలిగినటువంటి ఒక బిడ్డ వుంది, అక్కడ. ఇంతకుముందు బాబా 'నాకు ప్రసవవేదనగా ఉంటుండాది' అని చెప్పాడు కదా! అక్కడ మూడు తలలు కలిగిన ఒక బిడ్డ దత్తాత్రేయుని మాదిరి కనిపించాడు. బలవంత్ ఈ దత్తాత్రేయ స్వరూపాన్ని చూచాడు. మిగిలిన వారందరినీ పిలిచాడు. అందరు లోపలకి వెళ్ళారు, చూచారు. కన్నులు మూసుకున్నారు. తక్షణమే బాబా తిరిగి అక్కడ ప్రత్యక్షమయ్యాడు. అప్పటినుండి అందరూ 'బాబా భగవంతుడు, దత్తాత్రేయ అవతారము' అని అనుకున్నారు.

క్రమేణా బాబా 'బ్రాహ్మణుడా, హిందువా లేక ముస్లిమా?' అని అనేక విధములైనటువంటి మీమాంసలు ప్రారంభమైనాయి. బాబా ఒక నిముషంలో 'అల్లా మాలిక్, అల్లా మాలిక్' అనేటువంటివాడు. మరొక సమయంలో 'రామ మాలిక్, కృష్ణ మాలిక్, దత్తాత్రేయ మాలిక్' అని ఈ విధంగా అరిచేటువంటివాడు. బాబా ఎవరు? హిందువా? ముస్లిమా? అనేటువంటిది చాలామందికి సందేహాలు వచ్చాయి. బాబా 'అల్లా మాలిక్' అనేటప్పుడు ముస్లిములంతా ఆయన చుట్టు తిరిగేవారు. బాబా వేషము చూస్తే అంతా ముస్లిము మాదిరే ఉంటున్నాడు. కనుక చాలామంది ముస్లింలు వచ్చి అతనిని ఆశ్రయించేటువంటివారు. అలాగే రామ, కృష్ణ నామములు ఉచ్చరించినపుడు హిందువులుకూడా వచ్చి ధూప దీప నైవేద్యాలంతా పెట్టేవారు. ఈ విధంగా జరుగుతుంటే హిందువులయొక్క సాంప్రదాయము ముస్లింలకు నచ్చక, మహమ్మదీయుల పద్ధతి హిందువులకు నచ్చక వారిమధ్య ద్వేషం పెరిగిపోయింది.

ఒకనాడు మహల్సాపతి బాబా దగ్గర కూర్చుని ఏదో సేవ చేస్తున్నాడు. అతడు షిర్డీ గ్రామములో ఉన్న ఖండోబా దేవాలయం పురోహితుడు. కనుక, అతను హిందువు. అతడు

srisathyasaivahini

వచ్చి బాబా దగ్గర కూర్చున్నాడని ముస్లిములంతా కఱ్ఱలు పట్టుకుని వచ్చి మహల్సాపతిని కొట్టారు. మహల్సాపతి ప్రతి దెబ్బకు కూడను 'బాబా, బాబా, బాబా' అని అరుస్తూ వచ్చాడు. ఒక్కొక్కసారి అతడు బాబా అన్నప్పుడంతా ఈ దెబ్బలన్నీ బాబా వీపుకి తగిలాయి. కొంత సేపటికి మహల్సాపతి క్రింద పడిపోయాడు. బాబా బయటకు వచ్చాడు. బాబా అంటే మహా విశ్వాసం, ముస్లిములందరికి కూడను. బాబా వచ్చి 'సైతాన్, ఒక వైపున ప్రార్థించడం, ఒక వైపున దెబ్బలు కొట్టటం ఇదా మీ భక్తి!' అని గర్జించాడు. 'ఆరాధన చేస్తున్నారు ఒక వైపున, మరొక వైపున హింసలు పెడుతున్నారు,' అనేటప్పటికి బాబా శరీరమునుండి రక్తం అంతా వస్తుండాది. చూచారు ముస్లిములు. 'బాబా! మిమ్మల్ని ఎవరు కొట్టారు?' అని కంగారుగా పరుగెత్తి వచ్చారు. 'నీవు కొట్టలేదా! నీవు కొట్టలేదా!' అని వారినే చూపించాడు, బాబా. 'అసలు మీ దగ్గరికే మేము రాలేదే! మేము మహల్సాపతిని మాత్రమే కొట్టాము' అన్నారు. అప్పుడు బాబా 'మహల్సాపతిలో ఎవడున్నాడు? నేనే ఉన్నాను. వాడు నాకు శరణాగతి అయినటువంటివాడు. కనుక, తన బాధలన్నీ నావే!' అని చెప్పాడు. అప్పుడు ఆ ముస్లిములంతా బాబా పాదాలు పట్టుకుని క్షమించమని ప్రార్థించారు. తరువాత బాబా ముస్లిములను, హిందువులను ఇరువురిని చేర్చి 'నాయనా! ఒక్క తల్లిబిడ్డలు మీరు, అలాగే ఉండండి' అని బోధించాడు. ఇప్పుడు చెప్పినట్లుగా Brotherhood of man and fatherhood of God అనే బోధల్ని తన ఆచరణలో నిరూపించాడు, బాబా. 'తుచ్ఛమైనటువంటి కులమతభేదాలు పెట్టుకోకూడదు' అని బాబా ఈ విధంగా బోధించాడు.

"మానవత్వానికి హృదయమే ప్రధానము. మతములో వెతికినటువంటివానికి మాధవుడు కనిపించడు. మతిలో వెతుకు. మతిలో వెదికినప్పుడు నీకు మాధవుడు కనిపిస్తాడు. ఈ కులమతములు అంతాకూడను దేహమునకు సంబంధించినవే! ఇవన్నీ ప్రాకృతమైనటువంటివే! కనుక, పరతత్త్వమునకు సంబంధించినటువంటి మతిలో నీవు భగవంతునికొరకు వెదుకు." ఈ విధంగా జరిగిపోయింది, అప్పటినుంచి బాబా జీవితము. రెండవ పర్యాయము చాంద్‌భాయ్ పటేల్ కుటుంబముతో కలసి వచ్చినటువంటి బాబా తిరిగి 1918 వరకు అంటే సమాధి చెందేవరకు షిరిడీని వదలలేదు. మొత్తం 80 సంవత్సరములు బాబా జీవించాడు. ఒకనాడు ఒక పండితుడు వచ్చి 'బాబా జీవిత చరిత్రను

sri sathyasai vachanamrutam

వ్రాయాలి' అని ఆశించాడు. అతని పేరు హేమద్‌పంత్. అతనే సాయి చరిత్ర వ్రాసినటువంటివాడు. అతను ఎంతో ప్రార్థించాడు. 'మీరు ఎక్కడ పుట్టారు? మీ తల్లితండ్రులు ఎవరు? మీ పేరేమిటి?' అని చాలా ప్రశ్నిస్తూ వచ్చాడు, బాబాను. ఈ విషయాలు బాబా ఎవ్వరికీ చెప్పలేదు. కాని, ఒక సమయంలోపల ఏకాంతంగా సేవ చేస్తున్న సమయంలో మహల్సాపతికి మాత్రం ఆ పుట్టిన తేదీ చెప్పాడు. నిజానికి మహల్సాపతి పండితుడు కాదు, పాపం! ఏదో కొన్ని పూజలు చెయ్యటానికి మాత్రం కొద్దిగా మంత్రాలు నేర్చుకున్నటువంటివాడు. బాబా చెప్పిన విషయాన్ని అతడు ఒక చిన్న కాగితంలో వ్రాసి పెట్టుకున్నాడు. అది హేమద్‌పంత్‌కు చిక్కింది. దానిని తీసుకుని అతడు క్రమక్రమేణా బాబా జీవిత చరిత్ర వ్రాస్తూ వచ్చాడు. ఇంతకు మించి బాబా తత్త్వం ఎవ్వరికి ఎక్కువగా తెలీదు. బాబాను గురించి పదహారవ సంవత్సరంనుంచి మాత్రమే ప్రపంచానికి తెలిసినటువంటిది. బాబా సెప్టెంబర్ 27వ తేదీ పుట్టి విజయదశమి రోజున శరీరాన్ని వదిలాడు. అనగా 1838లో పుట్టి 1918లో దేహాన్ని వదిలాడు. కాని ఈ మధ్యలో అనేక విధములైన పవిత్రమైన బోధలు చేసి తనయొక్క శక్తి, సామర్థ్యములు ప్రజలకు నిరూపించి దైవత్వంగా అందరిచేత ఆరాధింపబడుతూ వచ్చాడు. దాదా, నానా, దామ్లె, అబ్దుల్ బాబా, చందోర్కర్, మహల్సాపతి, వీరందరుకూడా ఎప్పుడుకూడను బాబాచుట్టూ వుండేటువంటివారు. ఇటీవలి కాలంవరకుకూడను అబ్దుల్ బాబా వుండేటువంటివాడు. అతను గొప్ప భక్తుడు, పాపం! ఏ మతమైతే ఏమి? భక్తికి అందరు సమానులే! ఇక కాకా దీక్షిత్, ఇతను ఒక జడ్జి. ఆ దీక్షిత్ కొడుకే మన బృందావనంలోపల వచ్చి 20 సంవత్సరాలు వుండినాడు. ఆయన భార్యకూడా ఇప్పుడు బృందావనంలోనే ఉంటుండాది. కనుక అతను వ్రాసుకున్నటువంటి డైరీలోపల అన్నీ ఉంటున్నాయి. బాబా తిరిగి ఫలాన సంవత్సరం, ఫలాన చోట పుడతాడనే విషయంకూడా కాకా దీక్షిత్ వ్రాసుకున్నాడు.

దైవత్వానికి ఇట్టిది, అట్టిది అని సంబంధము కలిగేటువంటిది కాదు. ఆత్మకు ఆత్మయే సంబంధము. కాని అనేకమంది ఈ కలియుగ ప్రభావంచేత దైవత్వమును దేహ సంబంధముగా చూసుకుని అనేక విధములైన అపోహలకు గురి అవుతుంటారు. దీనికి కారణమేమనగా ప్రాకృత భావములు అభివృద్ధి కావటమే! ప్రాకృత భావములనగా ఏమిటి?

అనగా శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాదులతో కూడినదే ప్రాకృత భావము. భోగభాగ్యములతో కూడినటువంటిది ప్రకృతి, త్యాగ భావముతో కూడినటువంటిది ఆధ్యాత్మికం. భోగభాగ్యములను త్యాగము చేసినప్పుడే ఆధ్యాత్మికము లభిస్తుంది. కనుకనే 'నకర్మణా నప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసుః' అన్నారు. అమృతత్వం మనకు ప్రాప్తించాలంటే త్యాగం కావాలి. కానీ ఈనాటి మానవుడు త్యాగమునకు సిద్ధముగా లేడు. భౌతికమైన భోగభాగ్యములు ఆశించి, ఆశించి మితిమీరిన కోరికలతో మతి చెడుపుకుంటున్నాడు. ఈ ఆశలకు అంత్యమే లేదు. కనుకనే మానవత్వము క్రమక్రమేణా నశించిపోతుండాది. మనసంతా మాలిన్యమే పోతుండాది. వాక్కులంతాకూడను అసత్యంతో నిండిపోతుండాయి. మానవుడు అడుగు పెట్టిందంతాకూడను అధర్మంగా మారిపోతుండాది. కోరిన కోరికలకు మితమే లేకపోతుండాది. దివ్యచైతన్యం అడుగంటిపోతుండాది. అభ్యుదయ భావాలు అంతరించి పోతుండాయి. ద్వేష, అసూయలు మితిమీరిపోతున్నాయి. కామ క్రోధాదులు మానవుని కట్టిపడవేస్తున్నాయి. మానవత్వమే లేకుండా పోతుండాది. మానవులుగా జీవిస్తున్నారే కానీ, మానవత్వం లేదు.

**హృదయ తత్త్వమును అనుసరించటమే human quality**

మానవత్వం ఉన్నప్పుడే వాడు మానవుడు. Human quality అంటే ఏమిటి? హృదయ తత్త్వాన్ని అనుసరించటమే human quality. నీ conscience ని నువ్వు follow చెయ్యి; దేహాన్ని follow చెయ్యొద్దు? మనసును follow చెయ్యొద్దు. Mind is a mad monkey, body is like a water bubble. Don't follow the body, don't follow the mind, follow the conscience. ఇది మనము చెయ్యవలసినటువంటిది. ఈ conscience అనేటువంటిది ఎక్కడినుంచి వచ్చింది? సర్వత్రా వ్యాపించినటువంటి consciousness నుంచి వచ్చింది. ఈ consciousness యే చైతన్యము. ఈ చైతన్యము నుంచి వచ్చింది witness. అదే conscience. ఆ conscience యే mind. కనుక ఈ consciousness యే ఆత్మ. Conscious యే body. Conscious, conscience, consciousness. Conscious-body, senses తో కూడినది body, witness తో కూడింది mind, చైతన్యంతో కూడినటువంటిది ఆత్మ. కనుకనే The one you think you are - that is conscious. The

srisathyasaivahini.org

one others think you are - that is conscience. The one you really are - that is consciousness. దీనినే ఇస్లాంమతంలో I am in the light, I am in the light అన్నారు. అనగా నేను పరాధీనుడిని. నేను లోపల చిక్కుకున్నాను. అనగా వెలుగులో వుంటున్నాను. కొంత కాలం practice చేసేసి No-No. The light is in me. The light is in me అన్నారు. ఆఖరికి I am the light అన్నారు. I am in the light - conscious. The light is in me - conscience. I am the light - conscousness. ఇదే భావము క్రిస్టియన్ మతములో కూడను వచ్చింది. జీసస్ మొట్టమొదట I am the messenger of God అన్నాడు. ఇదే conscious. Messenger అనగా ఏమిటి? Master వేరే ఉన్నాడు, messenger వేరు ఉన్నాడు. Master కు messenger కు సంబంధమే లేదు కానీ కొంతకాలం సాధన జరిపి, I am the son of God అన్నాడు. అనగా master తో సంబంధం ఏర్పడిపోయింది. Father and son సంబంధం ఏర్పడిపోయింది. ఇదే The one others think you are. Next, I and my father are one అన్నాడు. ఇదే consciousness. చూశారా! ఇవి జరిగేటప్పటికి Holy ghost స్థితి వచ్చేసింది. అదియే మన వేదాంతిక పరిభాషలో తురీయావస్థ అన్నారు. దీని అంతరార్థాన్ని ఎవరూ గుర్తించుకొనలేక హిందువులు, మహమ్మదీయులు, ఇంకా క్రిష్టియన్‌లు, బుద్ధిస్టులు, జొరాష్ట్రియన్‌లు ఇటువంటి భేదభావములు పెంచుకుని ఒకరితో ఒకరు పోట్లాడుతూ వుంటున్నారు.

**మార్గములు వేరు, గమ్యము ఒక్కటే!**

ఏ మతమునందుకూడను భేదభావము బోధింపబడలేదు. అన్ని మతములూ మంచివే! అన్నీ ఒకే సత్యాన్ని బోధించేటువంటివే! మార్గములు వేరు వేరు, గమ్యము ఒక్కటే! ఈ సత్యాన్ని విశాల హృదయము కలిగినవారే కొంతవరకు అర్థము చేసుకోగలరు. సంకుచితమైన భావములు కలిగినటువంటివారు ఒకరికొకరు కలహించటానికి పూనుకుంటున్నారు. కనుక, దేవీ నవరాత్రులనగా ఏమిటంటే ప్రకృతిని ఆరాధన చేయటమే! ప్రకృతి – దేవీ స్వరూపిణి. భూదేవి. మానవునికి అవసరమైనటువంటి సమస్త పదార్థాలు భూమియందే ఉంటున్నాయి. అటువంటి ఈ భూమిని వదలి సైంటిస్టు ఈనాడు



sri sathyasai vachanamrutam

ఆకాశానికి పోతున్నాడు, చంద్రమండలం పోతున్నాడు. అయితే మానవుడు చంద్రమండలం పోయినప్పటికినీ భూమిపైన వున్నటువంటి ఆక్సిజన్‌నే తనతో తీసుకునిపోతున్నాడు. భూమినుండి వచ్చిన జలమునే తీసుకునిపోతున్నాడు. భూమిపైన పుట్టినటువంటి ఆహారమునే తీసుకునిపోతున్నాడు. ఆ చంద్రమండలంలో వీనికి అవసరమైనటువంటి జలము, ఆహారము, గాలి ఏమి చిక్కటం లేదు. వాటన్నిటిని ప్రకృతినుండే తీసుకునిపోతున్నాడు. మానవునికి అవసరమైన సమస్త శక్తులుకూడను భూమియందే వుంటున్నాయి.

**మానవులు విశాలభావాన్ని అభివృద్ధి చేసుకున్నప్పుడే అందరు సుఖంగా ఉంటారు**

విద్యార్థులారా! అంతరిక్షములో ఏదో గొప్పగా ఉన్నదని మనము ఆశపడుతున్నామేకానీ ఏమీ లేదు. అంతా Ether, Ether, Ether! దానికింకా పైన పోతే Ozone అనేటువంటిది ఉంటుండాది. ఈ ఓజోన్ అనేటువంటిది సూర్యుని కప్పి ఉండేది. ఈ ఓజోన్ లేకపోతే సూర్యునియొక్క కిరణములు డైరక్టుగా భూమిపైన పడి మానవుని జీవితానికి ప్రళయం వస్తుంది. ఈ ఓజోన్ అనేటువంటిది చాలా దట్టంగా క్రమ్ముకోవడంచేతనే సూర్యకాంతి డైరక్టుగా కాకుండా ఈ ఓజోన్‌పై పడి కొంచెం లైట్‌గా భూమిపైన పడుతుండాది. అయితే ఈనాటి మానవుడు అధునికమైన శక్తులంతా కనిపెట్టి విషయ భోగాలకు గురియై ప్రాణాధారమైన ఓజోన్‌పొరకు నష్టం కలిగిస్తున్నాడు. ఈ సైన్సు అభివృద్ధి కావడంవలన పరిశ్రమలు అంతా అభివృద్ధి చేసి తద్వారా స్మోక్‌ను ఎక్కువ చేస్తున్నారు. ఈ స్మోక్ అంతా పోయి ఓజోన్ పొరను చెడగొట్టుతున్నది. ఇప్పుడు ఓజోన్ పొరలోకూడను ఒక హోల్ ఏర్పడిపోయింది! ఆ హోల్‌లో నుంచి సూర్యకిరణములంతా నేరుగా భూమిపైన పడుతున్నాయి. దీనిని సరిచేసేటువంటి విధానంకొరకు ప్రపంచంలో అన్ని దేశాలుకూడా పోటీపడుతున్నాయి. అమెరికా, రష్యా, జర్మనీ, జపాన్ అందరుకూడను. నిజానికి ఈ సమస్యకు పరిష్కారం ప్రత్యేకంగా ఏమీ లేదు. స్మోక్ తగ్గిస్తే సరిపోతుంది! స్మోకింగ్ అంటే సిగరెట్టు, బీడీలు కాదు. మోటరువాహనముల నుంచి వచ్చే స్మోక్. పరిశ్రమల నుంచి వచ్చిన స్మోక్‌ను

srisathyasaivachanamrutam

పూర్తిగా తగ్గించాలి. ఇవి తగ్గిస్తే కానీ ఈ సమస్య పరిష్కారం కాదు. ఇంకా కొన్ని దినాలు ఈ విధంగానే జరిగితే భూమిమీద త్రాగడానికి మంచినీళ్ళుకూడా ఉండవు. ఒక వైపున చూస్తే ఈ స్మోక్ వల్ల ఏర్పడే కాలుష్యంవల్ల ఓజోన్ పొర పాడైపోతుండాది. మరొక వైపున చూస్తే ప్రపంచదేశాలంతా పరిశ్రమలు ఇంకా అభివృద్ధి చెయ్యాలనే పోటీలో పరుగెత్తుతున్నాయి. ఇది కేవలం ఒకదానికొకటి వ్యతిరేకంగా వుంటుండాది. కనుక, ఉన్నదానిని కాపాడుకోండి! ఈనాడు సైన్సుయొక్క అభివృద్ధి అంతాకూడను సంకుచితమైన మార్గంలో పోతుండాది. విశాలమైన హృదయం ఎవరికీ లేదు. విశాలమైన భావాన్ని పెంచుకున్నప్పుడే 'లోకాః సమస్తా సుఖినో భవంతు' అందరు సుఖంగా ఉంటారు.

**మానవుడు ప్రకృతి శక్తులను దుర్వినియోగం చెయ్యకూడదు**

నవరాత్రులనగా ఏమిటి? ప్రకృతిని ప్రార్థించి, ప్రకృతియొక్క శక్తులన్నింటిని క్రోడీకరించి వాటిని పెంచి పోషించేటువంటి విధానమే! మానవుడు ప్రకృతి శక్తులను దుర్వినియోగం చెయ్యకూడదు. ఏమిటీ ప్రకృతి శక్తులు? కరెంటు (కాంతి) వుంది. ఈ light ని ఈనాడు మనం దుర్వినియోగం చేస్తున్నాము. దీనివలన దేశానికి ఎంతో అపకారం చేస్తున్నాము. ఎంతవరకు మనకు అవసరమో అంతవరకే ఈ కరెంటును ఉపయోగపెట్టాలి. ఈనాడు ఇష్టమొచ్చినట్టు కరెంటుని ఉపయోగపెట్టి తద్వారా ఎంతో శక్తిని మనము వ్యర్థం చేసుకుంటున్నాము. అలాగే నీరు నీకెంత అవసరమో అంతమాత్రమే ఉపయోగపెట్టుకో! నీటిని మితిమీరి వ్యర్థం చేసేయటంచేత ఈ పంచభూతాలలో రెండు భూతాలని మనం వ్యర్థం చేసినవారమైపోతున్నాం. ఉదాహరణకు భోంచేసావు, చెయ్యి కడుక్కోవాలి! ఒక గ్లాసుతో నీరు తీసుకుని చెయ్యి కడుక్కో! అలా కాకుండా ట్యాప్‌ను తిప్పేది, బుస్సున నీటిని వదిలేది! ఒక గ్లాసు నీటితో పూర్తిచేసే పనికి బిందెడు నీళ్ళు ఖర్చు పెడుతున్నారు. ఈ విధంగా గంగను మనం వ్యర్థం చేసినట్లు అయిపోతుంది. గాలి ప్రతి మానవునికి అవసరమే! కానీ, మితిమీరిన గాలి వస్తే మనిషి నిలువలేడు. ఈనాడు గాలినికూడా మనం కలుషితం చేస్తున్నాము.

srisathyasaivachanamrutam

అనగా అపవిత్రం చేస్తున్నాం. ఎట్లా? మంచి శబ్దమును గాలిలో విడచాలి. అప్పుడే ఆ గాలి సర్వత్రా వ్యాపించి మనము పీల్చుకునేటువంటి దానిలోకూడా అది ప్రాణవాయువుగా చేరిపోతుండాది. అలా కాకుండా దుశ్శబ్దాలను గాలిలో చేర్చటంచేత, దానినే మనం పీల్చుకోవడంచేత మనలో కూడను అలాంటి దుర్భావాలే వస్తున్నాయి. 'యద్భావం తద్భవతి.' ఒక చిన్న ఉదాహరణ. మంట పెట్టాం మనం. ఈ మంట ఎలాంటి మంట పెట్టాము? చెడు మంట పెట్టాము. అన్నీ చెడు సామాన్లంతా అక్కడ కాల్చుతున్నాము. కనుకనే ఆ గాలి చెడుగానే పోతుండాది.

**ఎట్టి మంటయో అట్టి పొగ**
**ఎట్టి పొగయో అట్టి మేఘం**
**ఎట్టి మేఘమో అట్టి వర్షం**
**ఎట్టి వర్షమో అట్టి పంట**
**ఎట్టి పంటయో అట్టి వంట**
**ఎట్టి వంటయో అట్టి భావం**

ఈ విధంగా మన భావాలంతా కూడను మనం భుజించే ఆహారముపైననే ఆధారపడి ఉంటున్నాయి.

**భగవన్నామసంకీర్తన చెయ్యడంవల్ల వాతావరణం పవిత్రంగా మారిపోతుంది**

నగర సంకీర్తన చెయ్యమని, భజనలు చెయ్యమని చెప్పటంలో వున్న అంతరార్థమేమిటి? ఎందుకంటే భగవత్ నామమును స్మరిస్తుంటే చక్కగా వాతావరణం అంతా ఆ వైబ్రేషన్స్ నిండి చక్కగా పవిత్రంగా మారిపోతుంది. జగత్తంతా కూడను విద్యుచ్ఛక్తితో కూడి ఉంటుండాది. ఈ విద్యుచ్ఛక్తి తరంగములుగా మారిపోతుండాది. కృష్ణావతారంలో కృష్ణుడు ఒకే చోట తానుండి అనేకమంది గోపికల ఇండ్లలో దర్శనమిచ్చాడు. ఒకే సమయంలో ఒకే వ్యక్తి అనేక ప్రదేశములలో దర్శనం ఇచ్చాడంటే అదంతా స్టంటు అంటారు, మన వాళ్ళు. ఇది కేవలం అజ్ఞానం! అలా చెప్పేవాళ్ళు మూర్ఖులు. ఉదాహరణకు ఢిల్లీలో ఒక చోట ఒక కార్యక్రమం ప్రసరింపబడుతున్నాది. ప్రధానమంత్రి అక్కడ మాట్లాడుతున్నాడు. అక్కడ

srisathyasaivachanamrutam

మాటాడుతుంటే ప్రపంచమంతా రేడియోలో ఆ మాటలు వినిపిస్తుండాయి. టీవిలో అంతా కనిపిస్తుండాది. ఒకే సమయంలో ఒక శబ్దము ప్రసారం జరిగినప్పుడు సర్వత్రా వినిపిస్తున్నది. మాట్లాడే వ్యక్తి కనబడుతున్నాడు. ఒకే వ్యక్తి ఇన్ని ప్రదేశములలో కనిపిస్తుంటే దీనినెట్లా నమ్ముతున్నారు, మీరు? ఈ యంత్రశక్తిలోనే ఇంత మహిమ ఉంటే ఇక మంత్రశక్తిలో ఎందుకుండకూడదు? కనుక, సర్వత్ర వుంటుండాది, ఈ రూపనామములు. ఇంతే కాదు, ఒక శరీరము నశించినప్పటికినీ ఆ శబ్దములు అట్లనే ఉంటుంటాయి. చాలా మధురంగా పాడేటువంటివాడు ఘంటసాల. ఆయన మరణించి ఇప్పటికి పదహైదు సంవత్సరములయింది. కాని ఆ కంఠమింకా రేడియోలో వినబడుతూనే ఉంటున్నాది. ఇది ఎక్కడినుంచి వచ్చింది? విద్యుత్తరంగములలో చేరిపోయింది. సైంటిస్టు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా సర్వము విద్యుచ్ఛక్తిలో నిండి ఉంటుండాది. ఆ యంత్రశక్తే ఈ విధంగా వుంటున్నప్పుడు, ఆనాడు కృష్ణుడు అందరి ఇళ్ళలోకూడను దర్శనమిచ్చాడంటే ఎందుకు నమ్మకూడదు? స్వామి మొన్న హైదరాబాద్ పోయినారంటే ఆ కార్యక్రమం గురించి మద్రాస్‌నుంచి జాబులు వచ్చినాయి, బొంబాయినుంచి జాబులు వచ్చినాయి, ఢిల్లీనుంచి జాబులు వచ్చాయి. 'స్వామి! టీవిలో మేము చూశాము అంటున్నారు.' అయినే నేను హైదరాబాద్‌లో వుంటే టీవిలో ఢిల్లీలో ఎట్ల చూశారు? మద్రాసులో ఎట్ల చూశారు? బొంబాయిలో ఎట్ల చూశారు? దీనికి ఏమి కారణం? ఇది కేవలము ఒక విధమైన యంత్రశక్తి. దీనికంటే అధికంగా వుంటుండాది మంత్రశక్తి. మధురలో ఉన్నటువంటి కృష్ణుడు రేపల్లెలో కనిపించవచ్చును. ఎక్కడైనా కనిపించవచ్చును. అయితే అక్కడ దివ్యభావం అనేటువంటి రేడియోలు వాళ్ళు పెట్టుకోవాలి. కరెక్టు స్టేషను ట్యూన్ చెయ్యాలి. అదియే ఏకాగ్రత, నీ హృదయమే రేడియో. అది జరిగితే ఎక్కడైనా సాక్షాత్కారం లభిస్తుంది.

**చిత్తము చెప్పులపైన, మనస్సు మందిరంలో...**

ఈనాడు చిత్తము చెప్పులపైన వుంటుండాది, మనస్సు మందిరములో ఉంటుండాది. ఏమి ప్రయోజనము? కనుక నీ మనస్సు, బుద్ధి ఒకటేచోట నువ్వు నిలపాలి. ఈనాడు మనము చదివేటువంటి చదువులు ఎటువంటివి? మీరే ఆలోచించుకోవచ్చు. Study is for

sri sathyasai vachanamrutam

steady. స్థిరంగా ఉంటుండాలి. అంతేగానీ అటు ఇటు తిరుగుతుంటుంటే ఇంక చదువెందుకు మనకి? ఈ wavering వల్ల విద్యార్థి పరీక్షలలో ఫెయిల్ అయిపోతుంటాడుకూడా! చూడండి, ఒక వృక్షం ఉంటుండాది. గాలి లేకపోతే అది స్థిరంగా ఉంటుండాది. గాలి వస్తే ఆడుతుంటాది. ఇలా ఆడటానికి కారణమేమిటి? బయట వాతావరణంయొక్క ఒత్తిడి. కాబట్టి, నీ మనస్సు స్థిరంగా లేకుండా పోవడానికి కారణమేమిటి? నీ సంగదోషమే దానికి కారణము. నీ చుట్టూ వున్న వాతావరణమే దీనికి కారణము. కనుకనే tell me your company, I shall tell you what you are! నీ స్నేహితులెట్టాంటివారో నువ్వు అట్టాంటివాడవు. కనుక, మనం మంచి స్నేహాన్ని పొందాలి. అప్పుడే మనము మంచి భావంతో వస్తుంటాము. కనుక, ఈనాడు దేవీ నవరాత్రులు ప్రారంభమవుతున్నాయంటే ప్రకృతికి ప్రార్థనలు ప్రారంభమయి ప్రకృతియొక్క శక్తులను పవిత్రము గావించి పవిత్రమైనటువంటి ఈ శక్తులను సద్వినియోగపర్చుకుని జన్మను సార్థకం చేసుకోవాలి.

**(తేదీ 27-09-1992న భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vacharamrutam